జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో 'విజయ్' విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఖలీల్‌వాడి, రూరల్, సెప్టెంబర్ 28 : జిల్లా యువజన, క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా న్యూ అంబేద్కర్ భవన్‌లో ఈనెల 27న వివిధ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజయ్ పాఠశాల పదో తరగతి విద్యార్థులు ప్రతిభ చూపారు. భారతీయ సంస్కృతి – విలువలపై కథా ప్రక్రియలో పి. శ్రీనిధి ప్రథమ స్థానం, పి.శరత్‌తేజ ద్వితీయ స్థానం, కవిత్వ రచనలో ఖుషీ బుద్ధదేవ్ ద్వితీయ స్థానం, దేశాభివృద్ధిలో యువత పాత్ర వక్తృత్వ పోటీల్లో బి.తనూశ్రీ ప్రథమస్థానం, రౌధ జహాన్ ద్వితీయస్థానం, నాటిక విభాగంలో 9వ తరగతి విద్యార్థి విజితేంద్రియ రచించిన 'గ్లోబల్ వాటర్ క్రైసిస్' ప్రథమస్థానంలో నిలిచినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ప్రథమస్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకురాలు అమృతలత శనివారం అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గుండారం పాఠశాల విద్యార్థిని

కృష్ణవేణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సారంగపూర్, సెపెటంబర్ 28 : జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి కవితా రచన పోటీల్లో గుండారం ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థిని ఆకుల కృష్ణవేణి ఎంపికైనట్లు హెచ్ఎం అమర్‌నాథ్ తెలిపారు. 'ఓ యువతా మేలుకో' కవితను రాసి బహుమతిని సాధించిందని తెలిపారు. విద్యార్థినిని ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అహల్య, శ్రీపాద్, గిరిధర్, ఆరోగ్యరాజ్, వారె దస్తగిరి, పుష్పలత, శుభాదేశ్ పాండే, నరేంద్రమూర్తి, భగవాన్‌దాస్, అనిత పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన

ఇందల్వాయి, సెప్టెంబర్ 28 : పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించిన డీఎస్ స్మారక పోటీల్లో ఇందల్వాయి గిరిజన గురుకుల పాఠశాల బాలికలు అండర్–17, అండర్–19 కబడ్డీ పోటీల్లో ప్రతిభకనబర్చి, ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థినులకు ధర్మపురి సంజయ్ రూ.10 వేల నగదు, బహుమతిని అందజేశారని ప్రిన్సిపాల్ పద్మజ తెలిపారు. అండర్–17 విభాగంలో బెస్ట్‌రైడర్‌గా నిలిచిన బి.సిరివెన్నెలకు కాటిపల్లి రాంచందర్‌రెడ్డి రూ.1,116 నగదును బహూకరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయినులు

కుక్కలకు రేబిస్ టీకాలు వేయించాలి

మోర్తాడ్/ ఎడపల్లి/ బాల్కొండ/ మాక్లూర్/ కోటగిరి/ రుద్రూర్/ సెప్టెంబర్ 28: పెంపుడు కుక్కలకు యజమానులు ఏటా రేబిస్ నివారణ టీకాలు వేయించాలని కమ్మర్‌పల్లి పశువైద్యాధికారి రాజశేఖర్ రావు సూచించారు. కమ్మర్‌పల్లి పశువైద్యశాలలో ప్రపంచ రేబిస్‌డే సందర్భంగా పెంపుడు కుక్కలకు రేబిస్ నివారణ టీకాలు వేశారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెబిస్ డే నిర్వహించారు. ప్రతిఒక్కరూ కుక్కకాటుపై అవగాహన కలిగి ఉండాలని వైద్యులు సూచించారు. బాల్కొండ పశు వైద్యశాలలో 20 పెంపుడు శునకాలకు టీకాలు వేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, ఎంపీడీవో విజయభాస్కర్, ఎంపీవో గంగామోహన్, పశు వైద్యసిబ్బంది మల్లేశ్, బషీర్ పాల్గొన్నారు. మాక్లూర్ మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పెంపుడు శునకాలకు వ్యాధి నిరోధక టీకాలను వేసినట్లు మండల పశువైద్యాధికారిణి తెలిపారు. కార్యక్రమంలో వీఎల్‌వో వినీత, జెవీవో కళ్యాణి, పాషా, మహేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు. కోటగిరి మండలకేంద్రంలోని పశువైద్యశాలలో కుక్కలకు పశువైద్య సహాయకుడు సురేశ్‌గౌడ్ యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేశారు. పెంపుడు కుక్కలతోపాటు పరిసర ప్రాంతాల్లో నివాసం ఉండే కుక్కలకు రేబిస్ వ్యాక్సినేషన్ చేసేందుకు

బాల్కొండలో కుక్కకు టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రుద్రూర్ మండలకేంద్రంలోని పశువైద్యశాలలో డాక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. సుమారు 50 కుక్కలకు వ్యాక్సిన్ ఇచ్చామని తెలిపారు. అనంతరం రుద్రూర్ పీహెచ్‌సీలో కుక్కకాటు బారిన పడకుండా, కుక్కకాటుకు గురైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఘనంగా పోషణ మాసం

సిరికొండ, సెప్టెంబర్ 28 : మండలంలోని పందిమడుగు గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై ఐసీడీఎస్ సీడీపీవో స్వర్ణలత అవగాహన కల్పించారు. చిన్నారుల తల్లులకు వంటల పోటీ నిర్వహించి, బహుమతులు అందజేశారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన చేశారు. మండల సూపర్‌వైజర్లు సవిత, శారద, నాగలక్ష్మి, పోషణ్ అభియాన్ బ్లాక్ కో–ఆర్డినేటర్ ప్రశాంత్, హెల్త్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎత్తొండ జడ్పీహెచ్ఎస్‌లో బతుకమ్మ సంబురాలు

కోటగిరి, సెప్టెంబర్ 28 : మండలంలోని ఎత్తొండ జడ్పీహెచ్ఎస్‌లో శనివారం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఉపాధ్యాయినులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం సమీప చెరువులో నిమజ్జనం చేశారు. హెచ్ఎం అలివేలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పాతంగల్‌లో సబ్‌కలెక్టర్ పర్యటన

పొతంగల్, సెప్టెంబర్ 28 : మండలంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో శనివారం పర్యటించారు. హెగ్డోలి శివారులో నూతనంగా ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకు స్థలాన్ని పరిశీలించారు. మంజీరా బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ మల్లయ్య, ఆర్ఐ సాయిలు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

టీయూ భూములు కబ్జా కాకుండా చూడాలి

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 28 : తెలంగాణ యూనివర్సిటీ భూములను కబ్జా నుంచి కాపాడాలని ఏబీవీపీ –టీయూ శాఖ నాయకులు కోరారు. టీయూలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏవీపీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు శివ విలేకరులతో శనివారం మాట్లాడారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు యూనివర్సిటీ భూములను కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, ప్రభుత్వం భూములు కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో యూనివర్సిటీ అధ్యక్షుడు సాయికుమార్, తరుణ్, రాకేశ్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు నాగరాజు, నవీన్, అనిల్, రాము పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి

వినాయక్‌నగర్/ ఖలీల్‌వాడి/ డిచ్‌పల్లి/ చందూర్/ మోర్తాడ్, సెప్టెంబర్ 28 : భగత్‌సింగ్ 117వ జయంతిని జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకున్నారు. నగరంలోని దేవీరోడ్డులో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి పెద్ది సూరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిచ్‌పల్లిలోని టీయూలో ఏబీవీపీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. చీఫ్ వార్డెన్ మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పించారు. జిల్లాకేంద్రలోని కోర్టులో బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బార్ అధ్యక్షుడు జగన్‌మోహన్ భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. న్యాయవాదులు రాజు, రాజ్‌కుమార్ సుబేదార్, శ్రీహరి ఆచార్య, వెంకటేశ్వర్, నరేందర్‌రెడ్డి, మాణిక్‌రాజ్, ఉదయ్‌కృష్ణ, ప్రకాశ్, శ్రీమన్, రాజు పాల్గొన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్, గుర్రం జాషువా జయంతి వేడుకలు నిర్వహించారు.

టీయూలో భగత్‌సింగ్ జయంతిలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు

మర్రిబోడ కాలనీకి భగత్‌సింగ్ కాలనీగా నామకరణం..

చందూర్‌లో సీపీఎం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. మర్రిబోడ కాలనీలో 17 క్రితం పేదలకు ఇండ్ల పట్టాలిచ్చి, ఇప్పటివరకు చూపలేదని అన్నారు. లబ్ధిదారులు భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. మర్రిబోడ కాలనీకి భగత్‌సింగ్ కాలనీగా నామకరణం చేశారు.

బాధితుడికి ఆర్థికసాయం

కంఠేశ్వర్, సెప్టెంబర్ 28 : లయన్స్ క్లబ్ డైమండ్–నిజామాబాద్ ఆధ్వర్యంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న 8 నెలల బాలుడు శ్రీహాన్ష్‌రెడ్డి కుటుంబానికి శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. ఎడపల్లి మండలం దూపల్లికి చెందిన నవ్య–గంగారెడ్డి దంపతుల కుమారుడు శ్రీహాన్ష్‌రెడ్డి గుండెకు రంధ్రం ఉండడంతో చికిత్స కోసం రూ. 20 వేలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సిర్ప రాజు, కార్యదర్శి శ్రీనివాస్, ట్రెజరర్ రాజు, సభ్యులు పాల్గొన్నారు

రేపు జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు రాక

ఖలీల్‌వాడి/ ఆర్మూర్ టౌన్, సెప్టెంబర్ 28 : జిల్లాకు ఈనెల 30న ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి జూపల్లి కృష్ణారావు రానున్నారు. ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో నిర్మించిన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించనున్నట్లు ఎక్సైజ్ అధికారి స్టీవెన్‌సన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఒకటిన డైట్ కళాశాలలో అడ్మిషన్ల ధ్రువపత్రాల పరిశీలన

ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 28 : జిల్లాకేంద్రంలోని డైట్ కళాశాలలో అక్టోబర్ ఒకటో తేదీన అడ్మిషన్ల ధ్రువపత్రాలను పరిశీలించనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశపరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాని వారు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని, మరిన్ని వివరాల కోసం 9177421285 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

టీయూ అధ్యాపకులకు సన్మానం

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 28 : టీయూ ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగం సహాచార్యులు డాక్టర్ చంద్రశేఖర్ వాసం, డాక్టర్ మావురపు సత్యనారాయణ రెడ్డి సైన్స్ అండ్ టెక్నాలజీలో చేసిన అత్యుత్తమ పరిశోధనలకు ప్రత్యక్ష ఎంపిక విధానం ద్వారా ఫెలో–తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అవార్డును ఇటీవల అందుకున్నారు. వారిని పరిశోధక విద్యార్థులు జి.అర్చన, కాటేపల్లి మీన శనివారం సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ శిరీష బోయపాటి, డాక్టర్ పున్నయ్య, డాక్టర్ నాగరాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ రామేశ్వర్‌రెడ్డి, డాక్టర్ అపర్ణ, నర్సయ్య, రమ్యశ్రీ, శ్రీకాంత్, విజయ పాల్గొన్నారు.

రాంపూర్ విండో మహాజన సభ

డిచ్‌పల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని రాంపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధ్యక్షుడు తారాచంద్‌నాయక్ అధ్యక్షతన మహాజన సభను శనివారం నిర్వహించారు. ఆరు నెలల నుంచి సంఘంలో జరిగిన ఆర్థిక లావాదేవీలను పరిశీలించి ఆమోదించారు. సంఘ సభ్యత్వం కోసం వాటాధనము రూ.1000, ప్రవేశ రుసుము రూ.100గా నిర్ణయించి, ఏకగ్రీవ తీర్మానం చేశారు.

సంక్షిప్తంగా..

- **ఉపాధ్యాయుల నిరసన -** చందూర్, సెప్టెంబర్ 28 : జీవో నంబర్ 25ను వ్యతిరేకిస్తూ మండలకేంద్రంలో ఉపాధ్యాయులు శనివారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జీవో నంబర్ 25ను రద్దుచేయాలని కోరారు.
- **ప్రజాపాలన దినోత్సవం -** ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 28 : జిల్లాకేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో ప్రజాపాలన దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు కిషన్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, కేంద్ర బాధ్యులు పోల శ్రీనివాస్, మచ్చ కూరి సతీశ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధనస్వామి, వసుమతి దేవి, నటరాజ్‌గౌడ్, దినేశ్‌బాబు, ఉమాకిరణ్, గురుచరణ్, క్లాస్ ఫోర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గొండస్వామి, జగదీశ్వర్, హనుమాన్‌దాస్ పాల్గొన్నారు.
- **సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత -** డిచ్‌పల్లి, సెప్టెంబర్ 28 : మండలంలోని కమలాపూర్ గ్రామానికి చెందిన కొట్టాల శ్రీనివాస్‌కు రూ. 60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. లబ్ధిదారుకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్ చెక్కును శనివారం అందజేశారు.
- **టీయూలో అక్టోబర్ 3న బతుకమ్మ ఉత్సవాలు -** డిచ్‌పల్లి, సెప్టెంబర్ 28 : టీయూలో వీసీ సందీప్ సుల్తానియా ఆదేశాల మేరకు అక్టోబర్ 3న కంప్యూటర్ సైన్స్ బిల్డింగ్‌లో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఉమెన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీచింగ్, నాన్‌టీచింగ్ మహిళలుపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
- **స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలు -** ధర్పల్లి, సెప్టెంబర్ 28 : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం శ్రమదానం చేసినట్లు ఎంపీడీవో బాలకృష్ణ తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, హెల్త్‌సెంటర్లు, గ్రామపంచాయతీల వద్ద పిచ్చిమొక్కలను తొలగించినట్లు పేర్కొన్నారు.
- **అంతర పాఠశాలల క్రీడోత్సవాలు ప్రారంభం-** సిరికొండ, సెప్టెంబర్ 28:మండలకేంద్రంలోని ప్రతిభ స్కూల్‌లో 68వ మండల అంతర పాఠశాల క్రీడోత్సవాలను ఎంపీడీవో మనోహర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. మార్చ్ ఫాస్ట్‌లో మొదటి బహుమతి గడ్కోల్, ద్వితీయ బహుమతి పెద్దవాల్గోట్ కేజీబీవీ, తృతీయ తూంపల్లి, సిరికొండ పాఠశాలలు సాధించగా.. విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. తహసీల్దార్ రవీందర్‌రావు, ఎంఈవో రాములు, పాఠశాల కరస్పాండెంట్ హరీశ్, చైర్మన్ శ్రీను, డైరెక్టర్ గణేశ్, హెచ్ఎం అశోక్, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.
- **సమస్యలు పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికుల వినతి -** ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 28 : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో పర్సనల్ ఆఫీసర్ పద్మజకు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రీజినల్ సెక్రటరీ మధుకర్, ఆర్గనైజర్ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.
- **అనాథ శవానికి అంత్యక్రియలు -** ఖలీల్‌వాడి, సెప్టెంబర్ 28 : నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందగా, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. 3వ టౌన్ ఎస్సై మహేశ్ సమాచారం మేరకు నగరంలోని సార్వజనిక్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది అర్జున్, తయ్యూబ్, సేవా సంస్థ వ్యవస్థాపకుడు మద్దుకూరి సాయి బాబు, కార్యదర్శి జయదేవ్ వ్యాస్, సాయితేజ, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.
- **బాధితులకు మొబైల్ ఫోన్ల అప్పగింత -** వినాయక్‌నగర్, సెప్టెంబర్ 28 : నిజామాబాద్ రైల్వేస్టేషన్ పరిధిలో ట్రెన్లు, ప్లాట్‌ఫామ్స్‌పై ప్రయాణికులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి, శనివారం బాధితులకు అప్పగించారు. నెల రోజుల్లో ప్రయాణికులు పోగొట్టుకున్న 15 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి, బాధితులకు అప్పగించామని రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు.
- **విఠలేశ్వరాలయంలో షేదార్థి -** రుద్రూర్, సెప్టెంబర్ 28 : మండలకేంద్రంలోని విఠలేశ్వరాలయంలో శనివారం షేదార్థి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిఏడాది వినాయక నిమజ్జనం అనంతరం షేదార్థి నిర్వస్తారు. సార్వజనిక్ గణేశ్ మండలి సభ్యులు, గ్రామపెద్దలు లెక్కలు, ఆదాయం మిగులుపై చర్చించారు. అనంతరం గ్రామపెద్దలు అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ నారోజి గంగారాం, కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, గెంటిల సాయిలు, విండో మాజీ చైర్మన్ పత్తి రాము, నర్సయ్య పాల్గొన్నారు.

స్పందించారు.. మరమ్మతులు చేపట్టారు..

కొనసాగుతున్న మరమ్మతు పనులు

వేల్పూర్, సెప్టెంబర్ 28 : వేల్పూర్ నుంచి రామన్నపేట్‌కు వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైంది. అధికారులు మరమ్మతులు చేయించకపోవడంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు తొలగిపోయినా మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం చోటుచేసుకుంది. దీంతో ఈ సమస్యపై నమస్తే తెలంగాణ దినపత్రికలో 'మరమ్మతులు మరిచారు' శీర్షికన ఈ నెల 25న కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు స్పందించారు. కోతకు గురైన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S. Shriram Finance Ltd. Nizamabad Branch-I, Dist.Nizamabad agreed to accord Loan to Borrower: **Jallapuram Mohan** S/o. Jallapuram Rajanna, Age 54 Yrs, Occ: Business, R/o. H.No.1-1/11, Aloor (V) Armoor (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Jallapuram Laxmi** (Co-Borrower) The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favour of my clients company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me. The objections raised afterwards shall be deemed to be "waived" and not binding on my client company and my client shall proceed further for according above loan by mortgage of the schedule property. Hence this notice.

SCHEDULE OF THE PROPERTIES

The G.I. Sheet Godown and RCC Roofed Ground and First Floor building bearing No.1-1/3/9, constructed on Open Plot in Sy. No.1627/వి, admeasuring total site area of plot **(78'-0"+77'-0")/2+65'-0"=5037.50 Sq.fts or 559.72 Sq.yds or 467.99 Sq.Mtrs out of which G.I Sheet (Godown) Plinth area 3162 Sq.fts and RCC Building Plinth area Ground Floor 267.54 Sq.fts and First Floor 267.54 Sq.fts** situated at Aloor Village of Armoor mandal, Gram Panchayat Aloor, Mandal Parishad Armoor, District and Zilla Parishad Nizamabad Regn. Dist Nizamabad and Regn. Sub Dist. Bounded by: North: Road, South: Plot of T.Chinna Reddy, East: Plot of Kurme Suresh, West: Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Nizamabad, Cell: 98480 94409

కారు, ఆటో ఢీ: పలువురికి గాయాలు

ఎడపల్లి, సెప్టెంబర్ 28: మండల కేంద్రంలోని బోధన్ – నిజామాబాద్ ప్రధాన రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. బోధన్ నుంచి నిజామాబాద్ వైపు ఓ కారు వెళ్తుండగా..ప్యాసింజర్ ఆటో కూడా వెనుక నుంచి వస్తున్నది. ఈ క్రమంలో కారుకు ఓ బైక్ అడ్డురావడంతో సడెన్‌బ్రేక్ వేయడంతో వెనుక ఉన్న ఆటో కారును ఢీకొని, పక్కనే డివైడర్‌పై పల్టీ కొట్టింది.దీంతో అందులో ఉన్న వారికి స్వల్ప గాయాలుకాగా.. స్థానికులు వెంటనే దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

BUSINESS OFFER

★ మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/– ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751

WANTED PLOTS

★ హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ క్లాసిఫైడ్ 200/- మాత్రమే.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సమానత్వం కోసం పోరాడాలి

బోధన్, సెప్టెంబర్ 28: దేశంలో కుల,మత సమానత్వం కోసం పోరాడాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్–ప్రజాపంథా రాష్ట్ర నాయకుడు వి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. సత్యశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోధన్ మండలం ఊట్‌పల్లి గ్రామంలో 'కులమత సమానత్వం కోసం పోరాడుదాం' అనే అంశంపై శనివారం సదస్సు నిర్వహించారు. సదస్సులో ప్రభాకర్ మాట్లాడారు. సదస్సులో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకుడు కె.గంగాధర్, బోధన్ డివిజన్ నాయకులు బి.మల్లేశ్, నాగమణి, ఇర్షద్, రిటైర్డ్ ఎంఈవో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ఏర్గట్ల, సెప్టెంబర్ 28 : మండలంలోని బట్టాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఆకుల రవితో కలిసి ఎంపీడీవో వెంకటేశ్వర్లు శనివారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. గ్రామంలో తిరుగుతూ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పారిశుద్ధ్యం విషయంలో పంచాయతీ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పైడి రాకేశ్

నందిపేట్, సెప్టెంబర్ 28 : మండల కేంద్రంలోని రైతువేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి శనివారం చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ ఇండ్లను అందజేస్తామన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ వసంతరావు, బీజేపీ నందిపేట్, డొంకేశ్వర్ అధ్యక్షులు సాయిరెడ్డి, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

కమ్మర్‌పల్లి సొసైటీ మహాజన సభలో తీర్మానం

మోర్తాడ్, సెప్టెంబర్ 28: రుణమాఫీ కాని రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలని కమ్మర్‌పల్లి సొసైటీ చైర్మన్ రేగుంట దేవేందర్ అన్నారు. కమ్మర్‌పల్లిలో శనివారం నిర్వహించిన సొసైటీ మహాజన సభలో ఆయన మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి సభ్యులందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని, సంఘం ద్వారా సోయాబీన్ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేసి, క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సమావేశంలో కార్యదర్శి శంకర్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

సొసైటీ కార్యదర్శిపై విచారణ చేపట్టాలి

కోనాసముందర్ సొసైటీ కార్యదర్శిపై విచారణ చేపట్టాలని ఆరునెలల క్రితమే తీర్మానం చేసి డీసీవోకు పంపినా, ఇప్పటి వరకు స్పందనలేదని, ఇప్పటికైనా విచారణ చేపట్టాలని సొసైటీలో శనివారం నిర్వ